జాతీయ తెలుగు దినపత్రిక
# తెహెల్కా
ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 98 | శుక్రవారం ,15 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

తెహెల్కా న్యూస్ మే 14

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.3కు పైగా పెంచాయి. ఈ ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వస్తాయని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేశాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి.

# కేరళ సీఎం అభ్యర్థి సతీషన్‌కు రేవంత్ అభినందనలు




తెహెల్కా న్యూస్ మే 14

కేరళం ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తూ విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు అని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, అక్షరాస్యతలో కేరళం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

- మిగతా2లో

## ఆదాయ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష.. 2026-27కి రూ. 1.27 లక్షల కోట్ల టార్గెట్



తెహెల్కా న్యూస్ మే 14

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే కీలక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 1,27,506 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశిస్తూ, ఆ దిశగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో శాఖల వారీగా ప్రభుత్వానికి సమకూరుతున్న - మిగతా2లో

## ఆర్డీటీ మనందరి సంస్థ.. రాజకీయాలకు అతీతంగా అండగా నిలుద్దాం



తెహెల్కా న్యూస్ మే 14

“ఆర్డీటీ సంస్థకు నా వంతు సహాయం చేయగలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇది మనందరి సంస్థ. ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఆర్డీటీకి మద్దతుగా నిలవాలి. ఈ సంస్థ సేవలు ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించాలి, అందుకు మా ప్రభుత్వం అండగా నిలబడుతుంది,” అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లిలోని ఆర్డీటీ - మిగతా2లో

## చివరిగింజ వరకు కొంటాం



తెహెల్కా న్యూస్ మే 14

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు.

- మిగతా2లో

## పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

### రెక్కీ నిర్వహించి దోపిడీకి పాల్పడ్డట్లు ఎస్పీ వివరణ




తెహెల్కా న్యూస్ మే 14

కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జరిగాసింగ్ అని చెప్పారు. గురువారం - మిగతా2లో

## ధాన్యం సేకరణలో ఇన్ని ఇబ్బందులా



తెహెల్కా న్యూస్ మే 14

కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత పాలన వల్ల రాష్ట్రంలోని రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడే ఎందుకని ప్రశ్నించారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేని ఇబ్బందులు రేవంత్ పాలనలో ఎందుకు - మిగతా2లో

## భద్రాద్రిని దర్శించుకున్న తుమ్మల

### ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ



తెహెల్కా న్యూస్ మే 14

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక - మిగతా2లో

## కార్లు వదలి.. బస్సులు, మెట్రోల్లో ప్రయాణించండి



తెహెల్కా న్యూస్ మే 14

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు సూత్రాలు పాటించాలని ప్రభుత్వాలతోపాటు ప్రజలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉద్యోగులపై కేంద్రం కొత్త ఆంక్షలు విధించింది. కార్లు వదలి.. బస్సులు, మెట్రోల్లో ప్రయాణించాలని ప్రజలకు స్పష్టం చేసింది. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక రవాణా ప్రణాళికను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. ప్రభుత్వ క్వార్టర్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు - మిగతా2లో

## జిన్‌పింగ్ పై ట్రంప్ ప్రశంసలు



తెహెల్కా న్యూస్ మే 14

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని - మిగతా2లో

# జిన్‌పింగ్ పై ట్రంప్ ప్రశంసలు

-మొదటిపేజీ తరువాయి

పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

# పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్దిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు. పిస్టల్స్‌తో వచ్చిన ఐదుగురు దొంగలు.. సిబ్బందిపై కాల్పులు జరిపి సుమారు కిలోన్నరకుపైగా బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో షాపు సేల్స్ మేనేజర్ ముస్తాక్ అలీతో పాటు సిబ్బంది కమల్, మధుకర్, సెక్యూరిటీ గార్డు రాజేశ్ తీవ్రంగా గాయపడ్డారు. షాపులోకి ఎంటరైన ఐదు నిమిషాల్లోనే పని ముగించుకున్న దొంగలు.. బయటికి పరుగెత్తి పల్సర్, అపాచీ బైక్‌లపై పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎంపీ బండి సంజయ్ ఆఫీస్, జిల్లా జడ్జి ఇంటికి సమీపంలోనే సినీ ఫక్కీలో భారీ చోరీ జరగడంతో తీవ్ర కలకలం రేగింది.

## ఆర్డీటీ మనందరి సంస్థ.. రాజకీయాలకు అతీతంగా అండగా నిలుద్దాం

-మొదటిపేజీ తరువాయి

ఆసుపత్రిని సందర్శించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, "నా యువగళం పాదయాత్రకు ముందు ఆర్డీటీ గురించి విన్నాను. కానీ పాదయాత్రలో వారు చేస్తున్న అద్భుతమైన కార్యక్రమాలను కళ్లారా చూశాను. ఇంట్లో వికలాంగులుగా పుట్టిన పిల్లలను కొందరు తల్లిదండ్రులు బాధతో వదిలేస్తే, అలాంటి పిల్లలను సొంత బిడ్డల కన్నా గొప్పగా చూసుకుంటున్న ఆర్డీటీ పాఠశాలను చూసి చలించిపోయాను. అనంతపురం పాదయాత్రలో మొదటిసారి మాంచో ఫెర్రర్ గారిని కలిశాను. ఆర్డీటీ కేవలం ఒక సంస్థ కాదు, అదొక ఉద్యమం. 57 ఏళ్లుగా పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడలు, పేదలకు ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో సేవలు అందిస్తున్న తీరు నన్ను కదిలించింది. పాదయాత్ర ఇతర జిల్లాలకు వెళ్లినా, నా ప్రసంగాల్లో ఆర్డీటీ గురించి పదేపదే ప్రస్తావించాను," అని గుర్తు చేసుకున్నారు.

**ఆర్డీటీకి అండగా నిలబడతాం**

"సమాజానికి మంచి చేస్తున్న ఏ సంస్థకైనా ప్రభుత్వం అండగా నిలబడాల్సిన బాధ్యత ఉంది. గతంలో ఆర్డీటీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు, నేను వ్యక్తిగతంగా మాంచో గారితో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కొన్ని అపోహలను తొలగించి, ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ వచ్చేలా చూశాం. వెనుకబడిన జిల్లాను దత్తత తీసుకుని, ఇక్కడి ప్రజలను ప్రేమతో చూస్తున్న ఈ వ్యవస్థకు అండగా నిలబడటం మన బాధ్యత. మున్ముందు కూడా అండగా ఉంటాం. మాంచో గారు తెలుగులో మాట్లాడుతుంటే నేను ఆశ్చర్యపోయాను. తాను పుట్టి పెరిగింది ఇక్కడేనని, 13 ఏళ్ల వరకు తనకు ఇంగ్లీష్ రాదని ఆయన చెప్పడం వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది," అని లోకేష్ వివరించారు.

**సేవలో 0.001 శాతం సాయం నా అదృష్టం**

"ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే పాదయాత్ర చేశాను. ఈ క్రమంలోనే ఆర్డీటీ వంటి పవిత్ర సంస్థలకు జీవితాంతం అండగా నిలబడాలని నిర్ణయించుకున్నాను. వారి సేవలో నా వంతు 0.001 శాతం సహాయం చేయగలిగినా అది నా అదృష్టం. ఇక్కడి పీడియాట్రిక్ వార్డులో ఒక తండ్రి తన బిడ్డకు గుండె ఆపరేషన్‌ను ఆర్డీటీ ఉచితంగా చేసిందని చెప్పినప్పుడు, నాపై బాధ్యత మరింత పెరిగింది. అందుకే ముఖ్యమంత్రి గారు కూడా ఇది నా బాధ్యత అని చెప్పారు. తెలుగుజాతి మొత్తం ఆర్డీటీకి అండగా నిలబడాలి. కేవలం రాయలసీమకే పరిమితం కాకుండా, మీ సేవలను రాష్ట్రమంతా విస్తరించండి, మేం అండగా ఉంటామని మాంచో గారిని కోరుతున్నాను," అని లోకేష్ పిలుపునిచ్చారు. కష్టకాలంలో ఓర్పుతో ప్రజలకు సేవ చేసినందుకు మాంచో ఫెర్రర్‌కు లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. దీనిపై స్పందించిన ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, "మొదటిసారి మా ఆసుపత్రికి వచ్చిన లోకేష్ గారికి అభినందనలు. ఏడాదిగా మేము ఎన్నో కష్టాల్లో ఉన్నప్పుడు ఆయన మాకు అండగా నిలిచారు. ఆయన సహకారానికి నా కృతజ్ఞతలు," అని అన్నారు.


**లోకేష్‌కు ఘన స్వాగతం.. నెరవేరిన యువగళం హామీ**

మంత్రి హోదాలో తొలిసారిగా బత్తలపల్లి వచ్చిన నారా లోకేష్‌కు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఆసుపత్రి హెడ్ డాక్టర్ పి. లలితా దేవి, సిబ్బంది, స్థానికులు ఘన స్వాగతం పలికారు. విదేశీ విరాళాలు నిలిచిపోవడంతో ఆర్డీటీ సేవలకు ఆటంకం ఏర్పడినప్పుడు, యువగళం పాదయాత్రలో లోకేష్ ఆ సంస్థకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక కేంద్రంతో సంప్రదించి ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలోనే ఆయన పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. పర్యటనలో భాగంగా లోకేష్ మొదట ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం, మాంచో ఫెర్రర్ మాతృమూర్తి అన్నే ఫెర్రర్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలోని చిన్నపిల్లల వార్డును సందర్శించి, తలసేమియాతో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. సింధూర, గురు లోకేష్ వంటి పిల్లలతో సరదాగా సంభాషిస్తూ వారిలో ధైర్యం నింపారు. చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎస్. సవిత, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## డీజీపీ భార్య హత్య కేసులో పురోగతి.. దేశంలోనే కల్పన గ్యాంగ్

తెహెల్కా న్యూస్ మే 14

హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన రిటైర్డ్ డీజీపీ వినయ్ రంజన్ రాయ్ భార్య హత్య, దోపిడీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ప్రధాన నిందితురాలిగా భావిస్తున్న నేపాల్‌కు చెందిన పనిమనిషి కల్పన, ఆమె ముఠా సభ్యులు దేశం విడిచి పారిపోలేదని, దేశ సరిహద్దుల్లోనే ఎక్కడో తలదాచుకున్నారని పోలీసులు దాదాపుగా నిర్ధారణకు వచ్చారు. నిందితులను పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన 10 ప్రత్యేక పోలీస్ బృందాలు దేశవ్యాప్తంగా గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఈ హత్య, దోపిడీ పక్కా ప్రణాళికతోనే జరిగిందని దర్యాప్తులో తేలింది. నిందితురాలు కల్పన ఫోన్ కాల్ డేటాను విశ్లేషించిన పోలీసులు, ఆమె ముఠా సభ్యులు నేపాల్‌కు వెళ్లలేదని స్పష్టం చేసుకున్నారు. దీంతో పూణె, ముంబై, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్‌తో పాటు ఇండో-నేపాల్ సరిహద్దుల్లోనూ నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ కేసులో కల్పనతో పాటు మరో ఇద్దరు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే కల్పనకు సంబంధించిన కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు, వారి ద్వారా కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. నిందితులకు ఎవరు ఆశ్రయం కల్పించారనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. ఈ



కేసు త్వరలోనే ఓ కొలిక్కి రానుందని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో నేపాలీ ముఠా చేసిన భారీ దోపిడీ కేసులోనూ దర్యాప్తు వేగంగా సాగుతోంది. ఈ కేసులో ఏడుగురు నేపాలీలు ఉన్నట్లు గుర్తించిన మల్కాజ్‌గిరి పోలీసులు, హైదరాబాద్ సిటీ పోలీసులతో కలిసి ఢిల్లీ సరిహద్దుల్లో గాలిస్తున్నారు.

## కేరళ సింఎం అభ్యర్థి సతీషన్‌కు రేవంత్ అభినందనలు

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. కేరళం మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## చివరిగింజ వరకు కొంటాం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీ చేశారు.

## కార్లు వదలి.. బస్సులు, మెట్రోల్లో ప్రయాణించండి

-మొదటిపేజీ తరువాయి

మెట్రో స్టేషన్ల మీదుగా ప్రత్యేక షటిల్ బస్సులు ప్రారంభించినట్లు తెలిపింది. మెట్రో, బస్సుల్లో ప్రయాణించే ప్రభుత్వ ఉద్యోగులకు 10 శాతం అదనపు రవాణా భత్యాన్ని పెంచుతామని ప్రకటించింది. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల పని వేళల్లో మార్పుల కోసం కీలక ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించింది. నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ వాడే ఉద్యోగులకు ఆ కార్డులో ముందే నగదు చెల్లించాలని నిర్ణయించినట్లు కేంద్రం పేర్కొంది. మెట్రో స్టేషన్ల వద్ద పార్కింగ్, రైడ్ సదుపాయాలతోపాటు ఎలక్ట్రిక్ రిక్షాల సంఖ్యను కూడా పెంచినట్లు వివరించింది. పర్యావరణ పరిరక్షణ కోసం కార్ పూలింగ్, మెట్రో ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలను కోరింది. ముడి చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో పొదుపు చర్యలు చేపట్టాలంటూ వివిధ మంత్రిత్వ శాఖలకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. సెంట్రల్ విస్టా ఏరియాలో సొంత వాహనాల వాడకాన్ని తగ్గించాలని అధికారులను ఆదేశించింది. ఉదయం 8:30 నుంచి 9:30 మధ్య ప్రతి 10 నిమిషాలకు ఒక షటిల్ బస్సు అందుబాటులో ఉంటుందని వివరించింది. ఢిల్లీలోని సెంట్రల్ విస్టా పరిధిలో తిరగడానికి 12 ప్రత్యేక బస్సులతో 'ఇన్నర్ – ఔటర్ లూప్' వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కేంద్రం వివరించింది.

## భద్రాద్రిని దర్శంచుకున్న తుమ్మల

-మొదటిపేజీ తరువాయి

పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ పాలనలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. రూ.351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారన్నారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి రాముని ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ధాన్యం సేకరణలో ఇన్ని ఇబ్బందులా

-మొదటిపేజీ తరువాయి

వస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ యకత్వంలో నీళ్లు, 24 గంటల కరెంట్, పంట పెట్టుబడి, ఎరువులు సకాలంలో అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక అంతా ఆగిపోయిందని విమర్శిం చారు. ప్రభుత్వం సక్రమంగా, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం పంట కళ్లాలోనే కుప్పల, తెప్పలుగా పోసి ఉంటున్నాయని, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని లారీల కోసం ఎదురుచూపు చూస్తున్నారని తెలిపారు. అంతేగాక బస్తాకు 3.2 కేజీ కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ మంత్రి, కలెక్టర్, కాంగ్రెస్ నాయకులకు రైతుల పట్ల పట్టింపు లేదని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల్లో రైతు డిక్లరేషన్ పేరుతో 36 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు .

## ఆదాయ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష..
## 2026-27కి రూ. 1.27 లక్షల కోట్ల టార్గెట్

-మొదటిపేజీ తరువాయి

ఆదాయంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. రాష్ట్ర సొంత ఆదాయం (స్టేట్ ఓన్ రెవెన్యూస్) 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,04,345 కోట్లుగా ఉండగా, 2025-26 నాటికి అది రూ. 1,10,643 కోట్లకు చేరినట్లు తెలిపారు. తద్వారా గత ఏడాదితో పోలిస్తే 6 శాతం వృద్ధి నమోదైనట్లు వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ. 33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల ద్వారా రూ. 11,047 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా గనులు, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రవాణా, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలు పనిచేయాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి ప్రజలకు సద్వినియోగం కావాలని, ఆ దిశగా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు-రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వి హనుమంత్ రావు నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 14

బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం మంత్రివర్గ హోదాతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రాష్ట్ర బీసీ నాయకులు పోతుల రాజేందర్ పటేల్, రాకేష్ పటేల్. నరేందర్ రెడ్డి, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ బీసీ సమాజానికి దశాబ్దాలుగా అండగా నిలిచిన హనుమంత రావు అనుభవం, పోరాటం ఈ కొత్త బాధ్యతలో బీసీల అభివృద్ధికి మరింత ఊతమివ్వాలని ఆకాంక్షిస్తున్నాం. ఆయన సేవలు, సలహాలు తెలంగాణ బీసీల ఆత్మగౌరవాన్ని, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుకుంటున్నాం



# డీజిల్ పెట్రోల్ వద్దు బ్యాటరీ.. సోలార్ ముద్దు

-గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

తెహల్కా, వరంగల్

డీజిల్, పెట్రోల్ వద్దు బ్యాటరీ.. సోలార్ ముద్దు అని వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాటి మీద భారతీయులు ఎప్పుడు ఆధారపడవద్దని, ఏ దేశంలో యుద్ధం జరిగిన ఆ ఎఫెక్ట్ దేశ మీద కూడా పడుతుందన్నారు. డీజిల్, పెట్రోల్ గ్యాస్ లాంటి ప్రజలకు సమయానికి అందకపోవడం వాటిపై అతిగా అధికమైన రేట్లు పెట్టడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాగా ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగం పెంచాలి. పెట్రోల్, డీజిల్ ని ఆదా చేయాలన్నారు. పాత వ్యవస్థలో సైకిల్ విధానం అనేది చాలా గొప్పది. దానివల్ల ఆరోగ్యమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ బ్యాటరీ సోలార్ బండ్లను వినియోగించుకోవాలని, అదే విధంగా ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మిగతా రాజకీయ నాయకులు, సెక్యూరిటీ వాహనాలను తగ్గించుకోవాలని కోరారు. వీరిని చూసి దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలు



నడవాలని రాజనాల శ్రీహరి కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూలపాక ప్రసాద్ మాగంటి శివ గంద్రకోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి.

-మండల ప్రజా పరిషత్ నువ్వుల పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

-ప్రిన్సిపల్ ఎం.జ్యోతి.

ఎల్బీనగర్,నాగోల్,మే 14,తేహేల్కా

ప్రతినిధి మురళీమోహన్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "లో భాగంగా నువ్వుల బండ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మన ఊరు మనబడి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. జ్యోతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తల్లిదండ్రులారా ఆలోచించండి, మన ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలు చేర్పించండి, బంగారు భవిష్యత్తును ఇవ్వండి అంటూ 2026, 27,వరకు విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయి కనుక పిల్లల ఉద్యోగ భవిష్యత్తు కొరకు, ఈ పోటీ ప్రపంచంలో బాధ్యతయుతమైన క్రమశిక్షణతో కూడిన, పౌరునిగా ఎదగటం కోసం మీ అతి దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లల చేర్చండి, ఒక విద్యార్థికి సంవత్సరానికి 50,వేల రూపాయల నుండి 1,50,000 వరకు ఆదా చేసుకోండి, మీ పిల్లల ఉన్నత చదువుల కోసం పొదుపు చేయండి, అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు ఉదయం పూట రాగిజావ పౌష్టికఆహారంతో కూడిన మధ్యాహ్న భోజన పథకం ఉదయం, మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులు, 100% శిక్షితులైన ట్రెండ్ గ్రాడ్యుయేషన్ పోస్ట్



గ్రాడ్యుయేషన్ ఉపాధ్యాయులు ఉన్నారు. సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యలో సర్టిఫికెట్ల కోర్సులు,గ్రంథాలయాలు మరియు రీడింగ్ కార్నర్స్ టెక్నాలజీ టికరింగ్ ల్యాబ్స్, ఉచిత ఆరోగ్య పరీక్షలు ఆరోగ్యం కోసం ఆటలు యోగ,ఆంగ్ల మధ్యమంలో బోధన ఇంగ్లీష్ మీడియం, ఏలాంటి ఫీజులు లేవు, మీ డబ్బులు మీ దగ్గర మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్కులు, రెండు జతల యూనిఫామ్ లు ఉచితం, అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉన్నత విద్యా కోర్సులో పూర్తి ఫీజు ప్రభుత్వం ద్వారా చెల్లించి, ఐఐటి,బాసరకు కేవలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవకాశం, క్రీడల్లో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించే అవకాశం, ఒత్తిడి లేని చదువు మానసిక ఉల్లాసం మరియు సృజనాత్మకత కొరకు చిత్రాభిగనం పాటలు నిత్యము మొదలైన సహ పాఠ్య కార్యక్రమాలు, ఆధునిక డిజిటల్ తరగతి కథలు కంప్యూటర్ విద్య ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలు వారు తెలుపుతూ,ఈ విద్యా సంవత్సరం నుండి పిల్లలను మన ప్రభుత్వ బడికి పంపిద్దాం బంగారు భవితకు బాటలు వేద్దాం. దయచేసి చదువును కొనకండి!! చదువుని చదువు "కొని" విధంగా కాకుండా, చదువుకునే విధంగా చేయండి!! అంటూ గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.కనకయ్య, శోభ,నువ్వుల బండ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మురళీమోహన్ గౌడ్, రాజేష్ గౌడ్,మంగ, సిసిహెచ్ వర్కర్స్ శాలిని, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

# ఈత కొలను ఆరోగ్యానికి నెలవు.

-జయకృష్ణ ఎంక్లేవ్ నందు నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలించిన

-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,మే 14,తేహేల్కా

హస్తినాపురం డివిజన్ పరిధిలోని జయకృష్ణ ఎంక్లేవ్ నందు నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఇట్టి స్విమ్మింగ్ పూల్ పనులు తుదిదశకు చేరుకోవడం జరిగింది అని తెలిపారు.అతి త్వరలోనే ప్రారంభం కావడం జరుగుతుంది అని తెలిపారు.హైదరాబాద్‌లో ఈత కొలనులకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతోందన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రైవేట్, ప్రభుత్వ స్థాయిలో స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పిల్లలు, యువత, మహిళలు ఆరోగ్య పరిరక్షణ కోసం ఈతపై ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో కూడా స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారని తెలిపారు. ఈత నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వం పెరగడమే కాకుండా మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఇట్టి స్విమ్మింగ్



పూల్‌లో డ్రెస్సింగ్ రూములు, ఫిల్టరేషన్ ప్లాంట్, వెయిటింగ్ హాల్, కోచ్ గది తదితర ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. గతంలో జి.హెచ్.ఎం.సి పరిధిలో నిర్మించిన 15 స్విమ్మింగ్ పూల్స్‌లో ఎల్.బి.నగర్ నియోజకవర్గానికి మూడు స్విమ్మింగ్ పూల్స్ తీసుకురావడం జరిగిందన్నారు. అందులో రెండు ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని, మరొకటి నిర్మాణ దశలో ఉందని తెలిపారు.హైదరాబాద్‌లోని ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్స్ ఎక్కువగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లలో నిర్మించగా, ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో మాత్రం ప్రత్యేకంగా ఒక్కో ప్రాంతంలో ఒక్కో స్విమ్మింగ్ పూల్‌ను అన్ని రకాల సౌకర్యాలతో నిర్మించడం జరుగుతోందన్నారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలో పార్కులు, ప్లే గ్రౌండ్స్ మరియు ఇతర మౌళిక సదుపాయాల అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి,వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా పదవి బాధ్యతలను స్వీకరించిన వి. హనుమంతరావు



తెహెల్కా న్యూస్ అంబర్ పేట:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పుల్ల నారాయణస్వామి, ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, దిలీప్ కుమార్ నేత, లక్ష్మణ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం చేసేవరకు తన ఉద్యమం ఆగదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలన్నారు.

## జూన్ 8 న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో చేపట్టే చేప ప్రసాదం పంపిణీ పై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా



తెహల్కా, హైదరాబాద్:

సైన్స్ లో వ్యాధులకు మందులు లేని వాటికి భారత దేశంలో విశ్వాసమే ఔషధం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మా దగ్గర గురుమిట్టల్ లో పక్షవాతానికి, గోపాల్ పేటలో బొమ్మనొప్పికి మందు ఇస్తారు. నయం అవుతుందనే విశ్వాస్వంతోనే ఔషధం తీసుకుంటున్నారు. నిజాం కాలంలో 179 సంవత్సరాలుగా హైదరాబాద్ మహా నగరంలో బత్తిని కుటుంబం ఆస్తమాకు చేప మందు పంపిణీ చేయడం గొప్ప విషయం. దశాబ్దాలుగా చేప మందు పంపిణీ చేస్తున్న బత్తిని కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చేప మందు పంపిణీలో బాధ్యతగా పాల్గొనాలని, దశాబ్దాలుగా పంపిణీ చేస్తున్న చేప మందును కాపాడుకోవాలన్నారు. సమావేశంలో పాల్గొన్న మంత్రులు అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా,వివిధ విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలంలో మహిళ అదృశ్యం పోలీసులకు భర్త ఫిర్యాదు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే14 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన దుగ్గిరాల రాజేష్ తన భార్య అనిత కనిపించకుండా పోయిందని మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం కుటుంబంలో డబ్బు విషయమై జరిగిన గొడవ అనంతరం ఈ నెల 6వ తేదీ తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో అనిత ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని, ఆమె మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అనిత ఆచూకీ తెలిసిన వారు మహేశ్వరం పోలీస్ స్టేషన్ 8712662684,ఇన్స్పెక్టర్ 8712662368, ఎస్ఐ 8712662404 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## ఆధ్యాత్మిక కేంద్రాలకు చేయూత నివ్వండి

ఎల్బీనగర్,మే14,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



మంచి అలవాట్ల వైపు ప్రజలను ఆకర్షింప చేసేందుకు ఆధ్యాత్మిక కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తూ... హానికారక/ప్రభుత్వ నిషేదిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ వస్తువులను దేవాలయాలకు, ప్రార్ధనా మందిరాలకు తాత్కాలికముగా అందించి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని జాగృతి అభ్యుదయ సంఘం ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర గౌ॥ పర్యావరణ, అటవీశాఖ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను సచివాలయం లోని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడమైనది. మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. ఈ ప్రక్రియ ప్రజల్లో నిజమైన భక్తి భావన పెరగడానికి దోహదపడుతుందని, పలుచని ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లలో టెంకాయలు, పూలు, పండ్లు, పసుపు, కుంకుమ తదితర పూజా ద్రవ్యాలు, ప్రసాద సామాగ్రి దేవాలయ ప్రాంగణాల్లోకి తీసికెళ్ళడం తగ్గుముఖం పడుతుందని, దేవాలయాల్లో జరిగే అన్నదానాల ప్లేట్లు, ప్రసాదాల పంపిణీకి వినియోగించే ప్లాస్టిక్ డొప్పలు, స్పూన్లు వాడకం తగ్గుతుందని జాగృతి అభ్యుదయ సంఘం భావన శ్రీనివాస్, శ్రీరంగనాథ్ లు ఆశాభావం వ్యక్తం చేశారు. పరిమితమౌతున్న ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకోవడం కూడా దినచర్యలో భాగం చేసుకోవాల్సిన పరిస్థితులొచ్చాయని వారన్నారు.

## వీ హెచ్ కు అభినందనలు తెలిపిన టీపీసీసీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చైర్మన్ రాజేష్ కుమార్



తెహల్కా, హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంలో పలువురు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు వి. హనుమంతరావుకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చైర్మన్ రాజేష్ కుమార్ అగర్వాల్, అవినాష్ పాల్గొన్నారు.

## బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి జన్మదిన శుభాకాంక్షలు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ న్యూస్ మే 14

మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి జన్మదిన సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకులు తెల్ల హరికృష్ణ శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పటేల్స్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల రాజేందర్, రాకేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# వేల్పూరులో కార్డెన్ సెర్చ్



తెహెల్కా న్యూస్ మే 14

శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు వంద మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొని గ్రామంలోని అన్ని వీధుల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి అనుచిత సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు రూరల్ సీఐ బ్రహ్మయ్య వెల్లడించారు .తనిఖీల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి సన్నద్ధత

-13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
-మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి
-వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై ఆసక్తి గల మహిళలకు అవకాశాలు
-త్వరలో జారీ అయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకాల్లో మహిళలకు కూడా అవకాశం
-హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు

తెహల్కా, హైదరాబాద్ :

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ




డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు ల ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## మల్కాజ్ గిరి పోలీస్ కమీషనర్ ను సత్కరించిన జాగృతి అభ్యుదయ సంఘం

ఎల్బీనగర్, మే 14,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

మల్కాజ్ గిరి పోలీస్ కమీషనరేట్ కు నియమితులైన మొదటి మహిళా కమీషనర్ బి.సుమతి ఐపీఎస్ బాధ్యతలు చేపట్టిన వెంటనే అర్ధరాత్రి దిల్ సుఖ్ నగర్ ప్రాంతంలో సాధారణ మహిళ వస్త్ర ధారణతో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కారణంగా ఆడవాళ్ళను వేధించే 40మంది పోకిరీలను పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. సహజంగా సినిమాల్లో మాత్రమే చూసే ఈ డ్రైవ్ నిజ జీవితంలో జరగడం రాత్రి సమయంలో బిక్కు మంటూ అభద్రతా భావంతో విధులు నిర్వహించే మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచుతుందని, ఆడపిల్లల తల్లిదండ్రులకు ఈ డ్రైవ్ పెద్ద భరోసానిస్తుందని భావిస్తూ ప్రజల తరపున నేడు జాగృతి అభ్యుదయ సంఘం టీం మల్కాజ్ గిరి లోని సి.పి కార్యాలయంలో సి.పి సుమతిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. సందర్భంగా సుమతి మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ ఒక్కరోజుతో ఆగిపోయేది కాదని, తన పరిధిలోని అనుమానిత ప్రాంతాలలో తరచూ ఇలాంటి డ్రైవ్ లు కొనసాగిస్తామని, తన కమీషనరేట్ పరిధిలోని ప్రతి కుటుంబం క్షణ క్షణం భయపడే పరిస్థితి లేకుండా భరోసాతో సంతోషకర జీవితాన్ని గడిపేవిధంగా టెక్నాలజీ ఆధారిత “సురక్షా” లింక్ ను క్రియేట్ చేసి డేటా సేకరిస్తామని, ఆ లింక్ ఆధారంగా ఎక్కడ ఏ సంఘటన జరిగినా క్షణాల్లో ఆ సమాచారం డిపార్ట్మెంట్ కు చేరుతుందని, ఆలస్యం కాకుండా స్పందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.



నిషేదిత డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతామని, డ్రగ్స్ విస్తరించకుండా అడ్డుకట్ట వేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని, డ్రగ్స్ అమ్మకందారుల సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సి.పి ని కలిసిన వారిలో భావన శ్రీనివాస్, శ్రీరంగనాథ్, కె.వి. రమణయ్య, వేమారెడ్డిలు ఉన్నారు.

# తాడేపల్లిలో డ్రగ్స్ టెస్టులు

-మంగళగిరిలో అవగాహన కార్యక్రమాలు
-యూరిన్ టెస్ట్ కిట్ల వినియోగం
-హాట్‌స్పాట్లపై పోలీస్ దృష్టి
-గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీస్

తెహెల్కా న్యూస్ మే 14

స్టేషన్‌లో గంజాయి నిరోధంపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. గంజాయి రహిత మంగళగిరి లక్ష్యంగా యూరిన్ అనాలసిస్ టెస్టులు నిర్వహించి, గతంలో గంజాయి కేసుల్లో ఉన్నవారిని విచారించినట్లు అధికారులు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి లో గంజాయి రహిత మంగళగిరి నియోజకవర్గం లక్ష్యంగా విస్తృత స్థాయి చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఐజీ పి.సి. సర్వశ్రేష్ట త్రిపాఠి ఆధ్వర్యంలో తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. కాలేజీలు, స్కూళ్లు, యూనివర్సిటీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం ద్వారా యువతలో చైతన్యం తీసుకురావాలని అధికారులు తెలిపారు.గంజాయి ఎక్కువగా వినియోగించే హాట్‌స్పాట్లను గుర్తించి అక్కడ గార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే గంజాయి సేవించే వారిని గుర్తించేందుకు ఆధునిక యూరిన్ అనాలసిస్ టెస్ట్ కిట్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ టెస్ట్ ద్వారా గతంలో గంజాయి సేవించిన విషయాన్ని గుర్తించడంతో పాటు, సరఫరా లింకులు, బ్యాక్‌వర్డ్ మరియు ఫార్వర్డ్ కనెక్షన్లు గుర్తించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా గంజాయి నెట్‌వర్క్‌ను పూర్తిగా బ్రేక్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తాడేపల్లి పోలీస్




స్టేషన్ సీఐ వీరేంద్ర ఆధ్వర్యంలో గతంలో గంజాయి కేసుల్లో ఉన్నవారు, సస్పెక్ట్ షీట్లు, డిసీసీ షీట్లు ఉన్నవారిని పిలిపించి సుమారు 50--60 మందికి పరీక్షలు నిర్వహించారు. మంగళగిరి టౌన్, దుగ్గిరాల ప్రాంతాల నుంచి కూడా అనుమానితులను విచారించారు. పాజిటివ్ వచ్చిన వారిని విచారించి గంజాయి సరఫరా మూలాలను గుర్తించే చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం





- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..
- ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు..
- హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు..
- కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ మే 14

పాలేరు: రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ – సెర్ప్ ద్వారా శ్రీ లక్ష్మి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జి రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని పలు రైస్ మిల్లులను, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

తెహెల్కా న్యూస్ మే 14

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ, నిల్వలు మరియు మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనే ఉదేశ్యంతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం మల్లాపూర్ మండలం రాఘవపేట, ముత్యం పేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలాగే మొగిలి పేట గ్రామంలోని ఎ ఆర్ ఎస్ రైస్ మిల్, ముత్యం పేట, రాఘవ పేట గ్రామం లోని పూజ ఇండస్ట్రీయల్ రైస్ మిల్లు, విష్ణు ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా పరిశీలించారు. కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వస్తున్న వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా అన్‌లోడ్ చేసిన వెంటనే లారీలను త్వరితగతిన పంపించాలని



మిల్లర్లను ఆదేశించారు. రైతులు మరియు రవాణాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం దిగుమతి, నిల్వ, మిల్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. మిల్లుల్లో ధాన్యం నిల్వలు, తేమ శాతం, మిల్లింగ్ సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లర్లు హమాలీలను అందుబాటులో ఉంచుకొని వచ్చిన ధాన్యాన్ని దింపుకోవాలని అలాగే మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లు, అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో నరసింహ రావు, సివిల్ సప్లైస్ డిఎం జితేంద్ర ప్రసాద్ , తహసీల్దార్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చీప్ లిక్కర్ రాయల్ కిక్కు రూ.25 వేల మద్యం 8 వేలకే

- వినూత్న రీతిలో మద్యం కల్తీ చేస్తూ అమాయకులను మోసం చేస్తున్న ముఠా
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా వ్యాపారాన్ని సాగించే ముఠా!
- రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుభాష్ చంద్ర, ఎస్సై అఖిల్ బృందం ఆట కట్టించారు
- ఒడిశాకు చెందిన లాలూ ప్రసాద్ బిస్వాల్, రాజేశ్వర్ మెహర్ ప్రధాన నిందితులు



తెహెల్కా న్యూస్ మే 14

హైదరాబాద్ శివార్లలో వినూత్న రీతిలో మద్యం కల్తీ చేస్తూ అమాయకులను మోసం చేస్తున్న ఓ ముఠా ఆటకట్టించారు రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు. బడాబాబులు నిర్వహించే లిక్కర్ పార్టీలు, ఈవెంట్లలో ఖరీదైన విదేశీ మద్యం సీసాలను సేకరించి వాటిలో తక్కువ ధర కలిగిన చీప్ లిక్కర్‌ను నింపి విక్రయిస్తున్న ముఠాను రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుభాష్ చంద్ర, ఎస్సై అఖిల్ బృందం పట్టుకుంది. ఈ ముఠా నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన మిక్సింగ్ మద్యం, ఖాళీ సీసాలు, మూతలను స్వాధీనం చేసుకున్నారు.

**ఒడిశాకు చెందిన లాలూ ప్రసాద్ బిస్వాల్, రాజేశ్వర్ మెహర్ ప్రధాన నిందితులు**

ఈ ముఠాలో ఒడిశాకు చెందిన లాలూప్రసాద్ బిస్వాల్, రాజేశ్వర్ మెహర్ ప్రధాన నిందితులు గా ఉన్నారు. వీరు లిక్కర్ ఈవెంట్లలో పని చేస్తూ ఖరీదైన మద్యం సీసాలను సేకరించేవారు. వీరికి కరీంనగర్‌కు చెందిన శరత్ చంద్ర అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తోడయ్యాడు. శరత్ చంద్ర అత్తాపూర్‌లో నివాసం ఉంటుండగా వీరంతా కలిసి కొండాపూర్ ప్రాంతంలోని గుట్టల బేగంపేటలో ఓ గదిని అద్దెకు తీసుకున్నారు అక్కడ అత్యంత ఖరీదైన రాయల్ సెల్యూట్, శివాస్ రీగల్ వంటి బాటిళ్లలో ఐకాన్ లాంటి తక్కువ ధర మద్యం, కొద్దిపాటి నీరు కలిపి రీ-ప్యాకింగ్ చేసేవారు

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా వ్యాపారాన్ని సాగించేవారు**

ఈ ముఠా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే లక్ష్యంగా తమ వ్యాపారాన్ని సాగించేవారు. మార్కెట్లో రూ.25,100 ధర పలికే రాయల్ సెల్యూట్ బాటిల్ ను కేవలం రూ. 8,000లకే విక్రయించేవారు. అలాగే రూ.9,090 ఖరీదైన శివాస్ రీగల్‌ను రూ 4,000 లకు, రూ. 7,190 ఖరీదైన గ్లాండ్ విచ్ బాటిల్‌ను రూ. 3,000లకే శరత్ చంద్ర ద్వారా ఇతర సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు అమ్మేవారు. తక్కువ ధరకే బ్రాండెడ్ మద్యం వస్తుందని ఆశపడిన వారు ఈ కల్తీ మద్యాన్ని కొనుగోలు చేసి మోసపోయేవారు.

బంగారం ధరలు
manepally Jewellers Pvt. Ltd. trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,62,330 | 10gms |
| 22 kt | ₹ | 1,48,800 | 10gms |
| SILVER | ₹ | 3,15,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

- గిడ్డంగుల వద్ద ఆన్ లోడింగ్ ప్రక్రియ పరిశీలన





తెహెల్కా న్యూస్ మే 14

మోపాల్ మండలం శ్రీరాంనగర్ తండాలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు. నిజామాబాద్ రూరల్ మండలం శ్రీనగర్ శివారులోని గోడౌన్ ను సైతం కలెక్టర్ సందర్శించారు. ముందుగా కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసి, రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. మొక్కజొన్న పంట నాణ్యత, తేమ శాతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ ద్వారా తూకం సరిగా చేస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు పూర్తయ్యింది, ఇంకా ఎంత పరిమాణంలో పంట సేకరణ జరగవలసి ఉన్నదని తదితర వివరాలు అడిగి తెలుసుకుని, అధికారులకు సూచనలు చేశారు. రైతులు పంట ఉత్పత్తులు కేంద్రానికి తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం వేయించాలన్నారు. సేకరించిన పంటను వెంట వెంటనే గోడౌన్లకు తరలించాలని ఆదేశించారు . అకాల వర్షాలు కురిస్తే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నందున త్వరితగతిన మొక్కజొన్న నిల్వలను గోడౌన్లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. అవసరమైన సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, మొక్కజొన్న రవాణాలో జాప్యానికి తావు లేకుండా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరి ంచాలని సూచించారు. రైతులకు నిర్దిష్ట గడువు లోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ఏ దశలో నూ అసౌకర్యం కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని అన్నారు. అనంతరం శ్రీనగర్ లోని గోడౌన్ ను కలెక్టర్ సందర్శించారు. మొక్కజొన్న నిల్వల ఆన్ లోడింగ్ తీరును, మొక్కజొన్న బస్తాలను భద్ర పరుస్తున్న విధానాన్ని పరిశీలించారు. గోడౌన్ లో పూర్తి సామర్థ్యం మేరకు పంటను నిల్వ చేయాలని, పంటకు ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న స్టాక్‌ను త్వరితగతిన తరలించేందుకు తగినన్ని లారీలు, ఇతర రవాణా వాహనాల ను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పూర్తి పార దర్శకంగా, వేగవంతంగా కొనుగోళ్లను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రేఖా నాయక్, ఎంపీడీఓ నరేష్, మార్క్ ఫెడ్ సిబ్బంది భాస్కర్ తదితరులు ఉన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

- దేవాలయాల పునరుద్ధరణ కు ప్రభుత్వం కట్టుబడి ఉంది దేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ
- కార్యక్రమానికి హైలైట్ గా నిలిచిన వెలగపూడిసాయి లలిత నృత్యం
- పాత్రికేయులను ఆహ్వానించి అవమానించారు. వార్త కవర్ చేయడంలో ఇబ్బందులు

తెహెల్కా న్యూస్ మే 14

బ్రాహ్మణ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం నాడు నాగోల్ బండ్లగూడలోని వసంత విహార్ ఫంక్షన్ హాల్ లో ఇటీవల బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు చైర్మన్ గా ఎన్నికైన బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ పొన్నాడా సుబ్రహ్మణ్య ప్రసాదులచే మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. బ్రాహ్మణ సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వ రూపొందిస్తుందని రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తుందని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి  కొండా సురేఖ మాట్లాడుతూ  దేవాలయాల పునరుద్ధరణ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధూప దీప నైవేద్య బ్రాహ్మణులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. అట్టడుగున ఉన్న  అన్ని సామాజిక వర్గాలకు ప్రభుత్వం దన్నుగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ గా  బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ గాపొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పదవి తనకు హోదా కాదని  ఇది ఒక బాధ్యత అని  అన్నారు. ఈ పదవిని కాంగ్రెస్ ప్రభుత్వం తనపై పెట్టిన బాధ్యతను  తూచా తప్పకుండా ముందుకు తీసుకు వెళతానని వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేద బ్రాహ్మణ కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేద బ్రాహ్మణుల కొరకు తన కార్యాలయాల తలుపులు ఎప్పుడూ తెచ్చుకొని ఉంటాయని మీసమస్యలు నేరుగా తమకు చెప్పిన  పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని చెప్పారు. వైస్ చైర్మన్ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్  మాట్లాడుతూ ప్రభుత్వం తనపై పెట్టిన బాధ్యతను నూటికి నూరు శాతం  అమలు చేస్తూ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు  అక్కడి సిబ్బందికి తన సేవలు అందజేస్తానని అన్నారు.



కార్యక్రమానికి హైలైట్ గా నిలిచిన వెలగపూడిసాయి లలిత నృత్యం

కార్యక్రమానికి ముందుగా కళా రత్న డాక్టర్ చింతా రవి బాలక్రిష్ణ శిష్యురాలు వనస్థలి పురానికి వెలగపూడి సాయి లలిత  చేసిన నాట్యాలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి కార్యక్రమానికి వ్యాఖ్యాత గా వైద్యం శ్రీనివాసులు అద్భుతంగా వ్యాఖ్యానం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.

పాత్రికేయులను ఆహ్వానించి అవమానించారు. అడ్డంగా నిలబడడంతో వార్త కవర్ చేయడంలో ఇబ్బందులు

కోటాను రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రికేయు లను ఆహ్వానించి అవమానించారు. ఒకటి రెండు మూడు లైన్లలో  పెద్దపెద్ద సోఫాలు ఏర్పాటు చేసి  ఆ సీట్లు విఐపి ల కు అని  ప్రకటించడంతో పాత్రికేయులంతా వెనక సీట్లలో పోయి కూర్చోవలసిన పరిస్థితి ఏర్పడింది, ఈ నేపథ్యంలో బాస్ టీం ( బ్రాహ్మణ్ అసోసియేషన్ ఫర్ సోషల్ సర్వీస్) పాత్రికేయులకు అడ్డంగా నిలబడడంతో  వార్త కవర్ చేయడంలో చాలా ఇబ్బందులు ఎదురు కొనవలసి వచ్చింది. కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు నాలుగో స్తంభమైన పాత్రికేయులను గుర్తించకపోవడం దురదృష్టకరం. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన బ్రాహ్మణ సంఘం నాయకులు  పాల్గొన్నారు. అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్  మంత్రి ప్రగడ హనుమంత రావు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కోట నీలిమ ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షాకింగ్! హైదరాబాద్ నగరంలో మరో నేపాలీ గ్యాంగ్ దోపిడీ






- జవహర్‌నగర్ కౌకుర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో సినీ ఫక్కీలో దాడిచేసి కట్టేసి దోపిడీ
- ప్రొ.మురళీధర్ మోహన్  డాక్టర్ విజయలక్ష్మి దంపతులఎన్‌క్లేవ్‌లో పథకం మేరకుగ్యాంగ్ దాడి
- కట్టేసి దోపిడీకి మత్తుమందు ఇచ్చి 60 తులాల బంగారం వెండితో పాటు రూ.30 వేల నగదు చోరీ!
- ఇటీవలే నేపాలీ గ్యాంగ్ కిరాతకం రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య దారుణ హత్య దోపిడీ

తెహెల్కా న్యూస్ మే 14

ఇటీవలే రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్యను దారుణ హత్య చేసి, నగలు, నగదుతో పరారైన నేపాలీ గ్యాంగ్ కిరాతకం మరువకముందే! ఇదే తరహాలో నేపాలీ గ్యాంగ్ నగరంలో మరో దోపిడీకి పాల్పడటం సంచలన రేపింది. జవహర్‌నగర్‌లోని కౌకుర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నేపాల్ గ్యాంగ్ సినీ ఫక్కీలో దోపిడీకి పాల్పడింది. మేడ్చల్ జిల్లా ఎన్‌క్లేవ్‌లోనివాసముంటున్న ప్రొ.మురళీధర్ మోహన్ (68) డాక్టర్ విజయలక్ష్మి (58)దంపతులకు పథకం మేరకు నేపాలీ గ్యాంగ్ దాడి చేసి కట్టేసి దోపిడీకి పాల్పడింది. ఆ తర్వాత వారికి మత్తుమందు ఇచ్చి 60 తులాల బంగారం, వెండితో పాటు రూ.30 వేల నగదు చోరీ చేసి ఉడాయించారు.  మత్తు నుంచి తేరుకున్న దంపతులు కిటికీలో నుంచి అరువడంతో ఇరుగు పొరుగు వారిని రక్షించారు. అనంతరం వారు జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.  ప్రొ.మురళీధర్ మోహన్, డాక్టర్ విజయలక్ష్మిల కథనం మేరకు నేపాల్‌కు చెందిన ఓ జంట 13 రోజుల క్రితం తమ ఇంట్లో పని మనుషులుగా చేరారు. భీమ్ అనే ఎజెంట్ ద్వారా మమత అనే నకిలీ పేరుతో ఇటీవలే మరో మహిళ వచ్చి వారి బంధువుగా పరిచయమై తమ ఇంట్లో ఉంటుంది.    నేపాలీ మహిళ జన్మదిన వేడుకలు చేసుకుంటామంటే అంగీకరించామని, దాంతో మరో ముగ్గురు బయట నుంచి వచ్చారని బాధితులు తెలిపారు. వేడుకల అనంతరం భోజనం చేస్తుండగా వెనుక నుంచి వచ్చి తమపై నేపాలీ గ్యాంగ్ దాడికి పాల్పడిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. భయాందోళనకు గురై మమ్మల్ని ఏమి చేయకండి అంటూ మీకు ఏమి కావాలో తీసుకోండి అని చెప్పారు. అనంతరం మత్తు మందు కలిపిన పదార్థాలను వారి చేత బలవంతంగా తినిపించారు. తర్వాత గదిలోకి తీసుకెళ్లి ఇద్దరిని కట్టిపడేసి ఆటోలో పరారయ్యారు. మత్తు మందు ప్రభావంతో దంపతులు మంగళవారం మధ్యాహ్నం వరకు అలానే ఉన్నట్లు సమాచారం. అన్ని గేట్లకు పకడ్బందీగా తాళాలు వేసి దుండగులు పారిపోయినట్లు తెలిసింది. మధ్యాహ్నం కాలనీలో ఇంటివైపు వచ్చిన స్థానికులను గుర్తించిన ప్రొఫెసర్ కిటికీలో నుంచి అరవడంతో వారొచ్చి తలుపులు తీశారు. ఈ దోపీడీలో సుమారు ఏడుగురు పాల్గొన్నట్లు సమాచారం. మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతి ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు

# కోడి ధర కొండెక్కింది చికెన్ కిలో ధర రూ.400!

- పెళ్లిళ్ల సీజన్ కావడంతో ధరల పెరుగుదల అదనపు భారం
- ఎండలకు కోళ్లు మృత్యు వాత. డిమాండ్ మేర ఉత్పత్తి లేకపోవడం

తెహెల్కా న్యూస్ మే 14



కోడి ధర కొండె కొండెక్కింది ఈ నెల 1న కిలో రూ.259 గా ఉన్న ధర ఆదివారం రూ.360కి పెరిగింది. పది రోజుల్లోనే కిలోపై రూ.100 పెరగడం గమనార్హం. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో ధరల పెరుగుదల అదనపు భారంగా మారుతోంది. వేసవి కావడంతో ఎండలకు కోళ్లు చనిపోతున్నాయని, వాటి బరువు కూడా తగ్గిపోవడం వల్లే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఈ ధరలను చూసి కొనుగోలుదారులు బెంబేలెత్తుతున్నారు. ఈ ధరలు మరో 15 నుంచి 20 రోజుల పాటు ధరలు ఇలాగే ఉండే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

ఎండలకు కోళ్లు మృత్యు వాత. డిమాండ్ మేర ఉత్పత్తి లేకపోవడం

తగ్గిన ఉత్పత్తి ఎండలకు కోళ్లు మృత్యువాత పడుతున్నాయి దీంతో పౌల్ట్రీ రైతులు కోళ్ల పెంపకంపై ఆసక్తి చూపడం లేదు. అధికంగా కంపెనీల యజమానులే షెడ్లలో కోళ్లను పెంచి, వారు నిర్ణయించిన ధరకే సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కూడా ఉండటంతో డిమాండ్ పెరగడం, ఉత్పత్తి తగ్గడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణమని చెప్పొచ్చు. స్కిన్‌లెస్ కిలో రూ.360కి, లైవ్ కోడి రూ.210, స్కిన్‌తో రూ. 320కి అమ్ముతున్నారు.

పెళ్లిళ్ల సీజన్‌తో డిమాండ్

పెళ్లిళ్ల సీజన్‌తో చికెన్‌కు డిమాండ్ విపరీతంగా పెరిగింది. అంతే కాకుండా ఎండ త్రీవత కారణంగా కోళ్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. డిమాండ్ మేర ఉత్పత్తి లేకపోవడంతో చికెన్ ధరలు పెరిగాయి. రెండు వారాల నుంచి కోళ్ల, చికెన్ ధరలు పెరుగుతున్నాయి ప్రస్తుతం స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.360కి విక్రయిస్తున్నాం. ధరలు పెరగడంతో కొంతమేరకు విక్రయాలు తగ్గాయి. ఎండీ. జావీద్, విక్రయదారుడు

# తెలంగాణకు వాతావరణ శాఖ రెడ్ సిగ్నల్!

## 44 డిగ్రీలు దాటనున్న ఎండలు

- అత్యవసరమైతేనే తప్ప మధ్యాహ్నం బయటికెళ్తే మరణశాసనమే!
- రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలోప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం
- తాజావాతావరణ బులెటిన్ ప్రకారం నిప్పుల కొలిమిలో ఉత్తర తెలంగాణ జిల్లాలు
- హైదరాబాద్‌లోనూ మండి పోనున్న ఎండలువాహనాల కాలుష్యం కారణంగా వేడి అధికం
-వాతావరణశాఖ హెచ్చరిక లతో అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం





తెహెల్కా న్యూస్ మే 14

ఇప్పటికే ఎండలతో విలవిలలాడుతున్న తెలంగాణకు వాతావరణ శాఖ మరో తీవ్రమైన హెచ్చరిక జారీ చేసింది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటనున్నాయని రెడ్ అలర్డ్ పంపింది. హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా ఎండ తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. తెలంగాణలో ఎండలు రోజురోజుకూ భీకర స్థాయికిచేరుకుంటున్నాయి ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 43 డిగ్రీల మధ్య నమోదవుతుండగా రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారనుందని భారత వాతావరణ శాఖ  హెచ్చరించింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశం ఉందని స్పష్టం చేస్తూ ఐఎండీ హైదరాబాద్ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది.

తాజా వాతావరణ బులెటిన్ ప్రకారం నిప్పుల కొలిమిలో ఉత్తర తెలంగాణ జిల్లాలు

తాజా వాతావరణ బులెటిన్ ప్రకారం తెలంగాణవ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు మరో 2 నుంచి 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశముంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండబోతోందని అధికారులు చెబుతున్నారు. శుక్రవారం నుంచి ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో 44 డిగ్రీలు పైగా ఉష్ణోగ్రత లు నమోదయ్యే అవకాశముందని అంచనా వేశారు. ఈ జిల్లాల్లో మూడు నుంచి నాలుగు రోజుల పాటు తీవ్రమైన వడగాలులు కొనసాగే అవకాశముందని పేర్కొన్నారు. అంతేకాకుండా శనివారం నాటికి జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మార్క్‌ను దాటవచ్చని తెలిపింది. వారాంతానికి కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో కూడా ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశముంది. దీంతో రాష్ట్రంలోని చాలా ప్రాంతాలు అగ్నిగుండాలను తలపించనున్నాయి.

హైదరాబాద్‌లోనూ మండి పోనున్న ఎండలువాహనాల కాలుష్యం కారణంగా వేడి అధికం

ఇప్పటివరకు 36 నుంచి 40 డిగ్రీల మధ్య నమోదవుతున్న హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, వరంగల్ వంటి జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల వరకు పెరగనున్నాయని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా నగర ప్రాంతాల్లో కాంక్రీట్ నిర్మాణాలు, వాహనాల కాలుష్యం కారణంగా వేడి మరింత అధికంగా అనిపించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్, అలసట, తలనొప్పి, శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, గుండె మరియు మధుమేహ సమస్యలతో బాధపడుతున్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

అత్యవసరమైతేనే తప్ప మధ్యాహ్నం బయటికెళ్తే మరణశాసనమే!

మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతేనే తప్ప బయటకు వెళ్లకూడదని అధికారులు సూచిస్తున్నారు తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని, పలుచటి నూలు? దుస్తులు ధరించాలని, నేరుగా ఎండలో ఎక్కువసేపు ఉండకూడదని సూచించారు. బయట పనులు చేసే కార్మికులు, రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

వాతావరణశాఖ హెచ్చరిక లతో అప్రమత్తమైన ప్రభుత్వయం త్రాంగం

వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. అవసరమైన చోట తాగునీటి సదుపాయాలు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

# బిజినెస్

## రిలయన్స్ గ్రూపులో ఆకాశ్ అంబానీకి కీలక పదవి



తెహెల్కా న్యూస్ మే 14

జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. రిలయన్స్‌కు చెందిన ఈ డిజిటల్ సేవల సంస్థ ఐపీవోకు వెళ్ళనుంది. ఈ నేపథ్యంలో ఆకాశ్ అంబానీని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఏప్రిల్ 9వ తేదీ నుంచి ఈ నియామకం అందుబాటులోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని మే 7వ తేదీన సమర్పించిన ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవోకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్ నెలలో ఐపీవోకు సంబంధించిన ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది. టెలికం విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022 జూన్ నెలలో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆకాశ్ అంబానీ నేతృత్వంలో జియో 2016లోనే కేవలం ఆరు నెలల వ్యవధిలో 10 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.30 వేల కోట్ల నికర లాభాన్ని రూ.1.46 లక్షల కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

## ప్రభుత్వ చర్యల అంచనాలతో పెరిగిన సెంటిమెంట్..

# వరుసగా రెండో రోజూ మార్కెట్ల జోరు

తెహెల్కా న్యూస్ మే 14

భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా భారీ లాభాలను నమోదు చేశాయి. గురువారం ట్రేడింగ్‌లో ఫార్మా, హెల్త్‌కేర్, మెటల్, బ్యాంకింగ్ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు 1 శాతానికి పైగా లాభపడ్డాయి. కరెన్సీ అస్థిరతను నియంత్రించేందుకు ప్రభుత్వం విధానపరమైన చర్యలు తీసుకుంటుందన్న అంచనాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 789.74 పాయింట్లు (1.06%) పెరిగి 75,398.72 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 277 పాయింట్లు (1.18%) లాభపడి 23,689.60 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఒక దశలో సెన్సెక్స్ 1,073 పాయింట్ల వరకు లాభపడగా, నిఫ్టీ 364 పాయింట్ల మేర పెరిగింది. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ 2.74 శాతం, నిఫ్టీ హెల్త్‌కేర్ 2.56 శాతంతో టాప్ గెయినర్లుగా నిలిచాయి. మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా లాభపడ్డాయి. అయితే, టెక్నాలజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2 శాతం నష్టపోయింది. హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా వంటి ప్రధాన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను చవి



చూశాయి. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు బాండ్ల పై పన్నుల విధానాన్ని సులభతరం చేయడం వంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్న వార్తలతో మార్కెట్లు పుంజుకున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అదే సమయం లో, ట్రంప్-షీ సమావేశం తర్వాత మెరుగైన అంతర్జాతీయ ఆర్థిక సహకారంపై ఆశలు

# టెన్షన్ మధ్యే భారత్‌కు వంటగ్యాస్..

## హర్మూజ్ జలసంధిని దాటిన రెండు ఎల్‌పీజీ నౌకలు

తెహెల్కా న్యూస్ మే 14



అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, పర్షియన్ గల్ఫ్ నుంచి భారత్‌కు వంటగ్యాస్ (ఎల్‌పీజీ) తీసుకువస్తున్న రెండు నౌకలు వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటాయి. ఈ పరిణామంతో ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఈ సముద్ర వాణిజ్య మార్గంలో ఇంధన రవాణా క్రమంగా పునరుద్ధరణ అవుతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. వివరాల్లోకి వెళితే... 'సిమి' అనే ఎల్‌పీజీ నౌక గురువారం ఒమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించింది. ఈ ప్రయాణ సమయంలో తన ట్రాన్స్‌పాండర్‌ను తాత్కాలికంగా స్విచ్ ఆఫ్ చేసినట్లు సమాచారం. ఈ నౌక ఖతార్‌లోని రాస్ లఫాన్ పోర్టు నుంచి గుజరాత్‌లోని కాండ్లాకు వస్తోంది. యూఏఈలోని రువాయిస్ రిఫైనరీ నుంచి వంటగ్యాస్‌తో బయలుదేరిన 'ఎన్వీ సన్‌షైన్' అనే మరో నౌక కూడా ఈ జలసంధిని దాటిన తర్వాత సిగ్నల్స్ నిలిపివేసింది. ఈ నౌక కర్ణాటకలోని మంగళూరు వైపు ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు ఇరాన్‌తో కాల్పుల విరమణ ప్రయత్నాలు 'లైఫ్ సపోర్ట్‌పై' ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతిపాదించిన శాంతి ఒప్పందంపై ఇరాన్ స్పందన 'పూర్తిగా ఆమోదయోగ్యం కాదు' అని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్ తమ స్పందనను పంపింది. ప్రపంచ ముడిచమురు, ఎల్ఎన్‌జీ రవాణాలో అధిక భాగం హర్మూజ్ జలసంధి నుంచే జరుగుతుంది.

## ఆటలో బంగారు గొలుసు కిందపడేసుకున్న ఆర్సీబీ బ్యాటర్...

తెహెల్కా న్యూస్ మే 14




ఐపీఎల్ లో గత రాత్రి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మధ్య జరిగిన మ్యాచ్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. ఆర్సీబీ ఓపెనర్ జాకబ్ బెతెల్ ఔటయ్యే క్రమంలో తన బంగారు గొలుసును పిచ్‌పైనే జారవిడుచుకుని, అది గమనించకుండానే పెవిలియన్‌కు వెళ్లిపోయాడు. రాయ్‌పూర్ లో జరిగిన ఈ మ్యాచ్‌లో కేకేఆర్ బౌలర్ కార్తిక్ త్యాగి వేసిన బౌన్సర్‌ను బెతెల్ పుల్ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. అయితే బంతి హెల్మెట్‌కు తగిలి గాల్లోకి లేవగా, త్యాగి సులభంగా క్యాచ్ అందుకున్నాడు. ఈ క్రమంలోనే అతని మెడలోని గోల్డ్ చైన్ తెగి పిచ్‌పై పడిపోయింది. కానీ ఔటయ్యానన్న నిరాశలో ఉన్న బెతెల్ ఈ విషయాన్ని గమనించలేదు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన దేవదత్ పడిక్కల్ పిచ్‌పై మెరుస్తున్న చైన్‌ను చూశాడు. వెంటనే దానిని చేతిలోకి తీసుకుని అంపైర్‌కు అప్పగించి తన క్రీడాస్ఫూర్తిని చాటుకున్నాడు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా, నెటిజన్లు సరదా కామెంట్లతో స్పందించారు. పడిక్కల్ స్పోర్ట్స్‌మన్‌షిప్‌ను పలువురు ప్రశంసించారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో కేకేఆర్‌పై గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 192 పరుగులు చేయగా, ఆర్సీబీ 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ కోహ్లీ (105) అజేయ సెంచరీతో చెలరేగి జట్టును గెలిపించాడు. ఐపీఎల్‌లో కోహ్లీకి ఇది 9వ సెంచరీ. ఈ మ్యాచ్‌లో బెతెల్ 15 పరుగులు చేశాడు.

## ఆఫ్ఘన్ క్రికెటర్ జాద్రాన్ ప్రాణాంతక వ్యాధితో పోరాటం...

తెహెల్కా న్యూస్ మే 14



తీవ్ర అనారోగ్యంతో భారత్‌లో చికిత్స పొందుతున్న తమ దేశానికి చెందిన మాజీ క్రికెటర్ షాపూర్ జాద్రాన్‌ను ఆఫ్ఘనిస్థాన్ ప్రముఖ క్రికెటర్లు రషీద్ ఖాన్, మహమ్మద్ నబీ నేడు పరామర్శించారు. హెమోఫాగోసైటిక్ లింఫోహిస్టి యోసిస్ (హెచ్‌ఎల్‌హెచ్) అనే వ్యాధితో బాధపడుతున్న జాద్రాన్, గ్రేటర్ నోయిడాలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. జాద్రాన్‌ను పరామర్శించిన అనంతరం, రషీద్ ఖాన్, మహమ్మద్ నబీ సామాజిక మాధ్యమాల్లో భావోద్వేగ పోస్టును పెట్టారు. ఆసుపత్రిలోని చిత్రాలను పంచుకున్నారు. గ్రేటర్ నోయిడాలో చికిత్స పొందుతున్న జాద్రాన్‌ను తాను, రషీద్ ఖాన్ కలిశామని మహమ్మద్ నబీ పోస్టులో పేర్కొన్నాడు. నా ప్రియమైన సోదరుడు అరుదైన వ్యాధితో ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నాడ అని నబీ పేర్కొన్నాడు. మైదానంలో ఉంటే ఎలాంటి పోరాట పటిమను ప్రదర్శించేవాడో ఇప్పుడు జీవితంలో వ్యాధిపై అంతే ధైర్యంగా పోరాడుతున్నాడని తెలిపాడు. ఆసుపత్రి బెడ్ మీద అతనిని చూడటం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యాడు. అతడు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నానని పేర్కొన్నాడు. జాద్రాన్ 44 వన్డేలు, 36 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ 38 ఏళ్ళ పేసర్ రెండు ఫార్మాట్‌లలో 80 వికెట్లు పడగొట్టాడు. 2020లో ఆఫ్ఘన్ తరఫున చివరి మ్యాచ్ ఆడాడు.

# స్పోర్ట్స్

## ముగ్గురు కెప్టెన్ల పై వేటుకు వేళాయే?




తెహెల్కా న్యూస్ మే 14

ఐపీఎల్ ప్రస్తుత సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్న వేళ, మూడు ఫ్రాంచైజీలలో కీలక మార్పులకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వరుస గా రెండు సీజన్లలో జట్లను ప్లేఆఫ్స్‌కు చేర్చడంలో దారుణంగా విఫలమైన ముగ్గురు కెప్టెన్ల పదవులకు గండం ఏర్పడింది. ఈ నెలాఖరులో సీజన్ ముగిశాక అక్షర్ పటేల్, రిషభ్ పంత్, అజింక్యా రహానే తమ కెప్టెన్సీలను కోల్పోవడం ఖాయమని ఫ్రాంచైజీ వర్గాల సమాచారం. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) ఇప్పటికే అధికారికంగా ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించడంతో వరుసగా రెండుసార్లు విఫలమైన కెప్టెన్‌గా రిషభ్ పంత్ ముందున్నాడు. ఇక అజింక్యా రహానే నేతృత్వంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) కూడా దాదాపుగా రేసు నుంచి తప్పుకున్నట్లే. ఈ నేపథ్యంలో వీరి కెప్టెన్సీ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి.మొత్తం మీద చూస్తే అక్షర్ పటేల్, రిషభ్ పంత్‌లకు ఆటగాళ్లుగా డిమాండ్ ఉన్నప్పటికీ, వచ్చే మినీ వేలంలో రహానేను కొనుగోలు చేయడానికి ఏ ఫ్రాంచైజీ ముందుకు రాకపోవచ్చని అంచనా.

## శర్వానంద్ సరసన ఛాన్స్ కొట్టేసిన మానస వారణాసి!



టాలీవుడ్ స్టార్ శర్వానంద్, వరుస హిట్‌లతో దూసుకుపోతూ తన మార్కెట్‌ను పెంచుకుంటున్నారు. తాజాగా ఆయన సీనియర్ దర్శకుడు శ్రీను వైట్లతో చేతులు కలపడం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. శ్రీనువైట్ల అంటేనే మనకు గుర్తొచ్చేది కడుపుబ్బ నవ్వించే వినోదం. అయితే ఈసారి ఆయన కేవలం కామెడీకే పరిమితం కాకుండా, దానికి 'టైమ్ ట్రావెల్' అనే సైన్స్ ఫిక్షన్ కాన్సెప్ట్‌ను జోడిస్తున్నారు. శర్వానంద్ టైమింగ్‌కు, శ్రీనువైట్ల మార్క్ హ్యూమర్‌కు తోడు సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త మేజిక్ జరుగుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జులైలో సెట్స్ పైకి వెళ్లనుంది. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ సినిమాను నిలపాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు తెరపడినట్లు కనిపిస్తోంది. మొదట స్టార్ హీరోయిన్ల పేర్లు వినిపించినప్పటికీ, చివరకు మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని ఖరారు చేసినట్లు సమాచారం. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో నటిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న మానసకు, శర్వానంద్ పక్కన ఇది ఒక గోల్డెన్ ఛాన్స్ అని చెప్పాలి. ఈ కొత్త జోడీ వెండితెర పై ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఫీల్‌ను ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# దర్శకుడిగా మారుతున్న హీరో రామ్...

- రెండు దశాబ్దాల పాటు కెమెరా ముందు మ్యాజిక్ చేసిన రామ్
- ఇక మెగాఫోన్ పట్టనున్న ఎనర్జిటిక్ స్టార్
- 23వ చిత్రంతో దర్శకుడిగా అదృష్టాన్ని పరీక్షించుకోనున్న వైనం



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారనున్నారు. 'దేవదాసు' చిత్రంతో హీరోగా రామ్ ప్రయాణం మొదలైంది. తనదైన నటన, చలాకీతనంతో, అదిరిపోయే డ్యాన్సులతో అభిమానులను సంపాదించుకున్నారు. రెండు దశాబ్దాల పాటు కెమెరా ముందు మ్యాజిక్ చేసిన రామ్ ఇప్పుడు మెగా ఫోన్ పట్టుకోనున్నారు. రామ్ హీరోగా నటిస్తున్న తదుపరి చిత్రంలో అభిమానులకు అదిరిపోయే వార్త సిద్ధమైంది. హీరోగా తన 23వ చిత్రానికి రామ్ స్వయంగా దర్శకత్వం వహించనున్నాడు. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన రేపు శుక్రవారం ఉదయం 10:08 గంటలకు అట్టహాసంగా వెలువడనుంది. తాను దర్శకుడిగా మారనున్నట్లు రామ్ అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది తన డ్రీమ్ ప్రాజెక్టు కావడంతో, ఆయనే దర్శకత్వం చేయాలను కుంటున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయ్యాక, తర్వాత రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అభిమానులు రేపు రామ్ అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

# 'పెద్ది' సినిమాతో కొత్త బిజినెస్ లోకి హోంబలే ఫిల్మ్స్!

- ఓవర్సీస్ పంపిణీ రంగంలోకి అడుగుపెట్టిన హోంబలే ఫిల్మ్స్
- తొలి ప్రాజెక్ట్‌గా రామ్ చరణ్ "పెద్ది"ని ఎంచుకున్న సంస్థ
- హోంబలే చేరికతో సినిమాపై భారీగా పెరిగిన అంచనాలు
- ప్రపంచవ్యాప్తంగా భారీ విడుదలకు మార్గం సుగమం
- జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న "పెద్ది"



'కేజీఎఫ్', 'కాంతార', 'సలార్' వంటి భారీ విజయాలతో దేశవ్యాప్తంగా పేరు పొందిన ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ మరో కీలక ముందడుగు వేసింది. నిర్మాణ రంగంలో అగ్రగామిగా ఉన్న ఈ సంస్థ, ఇప్పుడు అంతర్జాతీయ పంపిణీ రంగంలోకి అడుగుపెడుతోంది. ఈ ప్రయాణంలో తమ తొలి చిత్రంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది'ని ఎంచుకుంది. భారతీయ కథలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులకు చేరవేయాలనే లక్ష్యంతో హోంబలే ఫిల్మ్స్ తన ఓవర్సీస్ పంపిణీ విభాగాన్ని ప్రారంభించింది. దీనికి నాందిగా 'పెద్ది' చిత్రాన్ని ఎంచుకోవడం విశేషం. ఈ నిర్ణయంతో రామ్ చరణ్ సినిమాకు అంతర్జాతీయ మార్కెట్‌లో భారీ ప్రచారం లభించనుంది. హోంబలే వంటి పెద్ద సంస్థ నేరుగా పంపిణీ చేస్తుండటంతో ప్రపంచవ్యాప్తంగా కీలక దేశాల్లో భారీ స్థాయిలో విడుదల ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. రామ్ చరణ్ ఇంటెన్స్ మేకోవర్, పవర్‌ఫుల్ విజువల్స్‌తో కూడిన ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించాయి. దీనికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అదనపు ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పుడు హోంబలే ఫిల్మ్స్ కూడా తోడవడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. 'పెద్ది' చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

## 'జన నాయగన్' కోసం రంగంలోకి సీఎం విజయ్..

# కేన్స్ వెళ్లిన నిర్మాతకు పిలుపు!



తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర నటుడు విజయ్ తన చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలకు మార్గం సుగమం చేసేందుకు స్వయంగా రంగం లోకి దిగినట్లు తెలుస్తోంది. సెన్సార్ సమస్యల కారణంగా విడుదల ఆగిపోయి ప్రస్తుతం రివైజింగ్ కమిటీ వద్ద ఉన్న ఈ సినిమా అడ్డంకులను తొలగించే పని పై ఆయన దృష్టి సారించారు ఇందులో భాగంగా, ఫ్రాన్స్‌లో జరుగుతున్న కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైన చిత్ర నిర్మాతను తక్షణమే చెన్నైకి తిరిగి రావాలని విజయ్ సూచించినట్టుగా కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. విజయ్ నటుడిగా చేస్తున్న చివరి చిత్రం కావడంతో 'జన నాయగన్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో సినిమా విడుదల వాయిదా పడుతూ వచ్చింది. ఇటీవల ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, ఒకవైపు పాలనలో సంచలన నిర్ణయాలు తీసుకుంటూనే తన సినిమా విడుదలకు ఉన్న అడ్డంకులను తొలగించాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కేవీఎన్ బ్యానర్ నిర్మాత వెంకట్ ను కేన్స్ పర్యటన మధ్యలోనే ముగించుకుని చెన్నై బయల్దేరి రావాలని విజయ్ కోరినట్లు సమాచారం. విజయ్ పిలుపుతో నిర్మాత చెన్నైకి పయనమైనట్లు తెలియడంతో, త్వరలోనే 'జన నాయగన్' విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిణామంతో విజయ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 'మిస్టర్ ఎక్స్' (జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ




తమిళంలో రూపొందిన ఒక స్పై యాక్షన్ థ్రిల్లర్ 'మిస్టర్ ఎక్స్'. ఆర్య కథానాయకుడిగా నటించిన ఈ సినిమాలో శరత్ కుమార్ .. గౌతమ్ కార్తీక్ .. మంజూ వారియర్ .. అనఘ ప్రధానమైన పాత్రలను పోషించారు. ఏప్రిల్ 17వ తేదీన విడుదలైన ఈ సినిమా, నెల రోజులు తిరక్కముందే ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. భారీ బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమాకి, మను ఆనంద్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథేమిటనేది ఇప్పుడు చూద్దాం. చైనా రహస్యంగా అణుశక్తికి సంబంధించిన కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉంటుంది. ఈ విషయంలో అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తుంది. చైనా అణు సంబంధమైన కదలికలను తెలుసుకోవడానికంటూ, భారత్ సాయంతో హిమాలయాలలోని 'నందాదేవి' పర్వతంపై ఒక డివైజ్ ను ఏర్పాటు చేస్తారు. 7 న్యూక్లియర్ క్యాప్సుల్స్ తో కూడిన డివైజ్ అది. దానిని డిజాస్టర్ గా కూడా వాడొచ్చనే విషయాన్ని భారత్ కి చెప్పకుండగా అమెరికా దాస్తుంది. అయితే 'నందాదేవి' అనే పర్వతంపై ఆ డివైజ్ ను సెట్ చేయడానికి వెళ్లిన వాళ్లంతా ప్రాణాలు కోల్పోతారు. 1965 నుంచి కూడా ఆ డివైజ్ కోసం గాలింపు జరుగుతూనే ఉంటుంది. అయితే అది రష్యాలోని మిలిటెన్ గ్రూప్ చేతికి చిక్కుతుంది. దాని విషయంలో వాళ్లు తీసుకున్న నిర్ణయం మరింత ప్రమాదకరమైనది కావడంతో, 'మిస్టర్ ఎక్స్' అడ్డుకోవడానికి ప్రయత్నిస్తాడు. అయితే చివరి నిమిషంలో వాళ్లకి పట్టుబడిపోయిన మిస్టర్ ఎక్స్, వాళ్ల స్థావరంలో బందీగా ఉండిపోతాడు. మిస్టర్ ఎక్స్ అసలు పేరు పరమేశ్వర సూర్యప్రతాప్ (శరత్ కుమార్). అతను 'రా'లో సీనియర్ ఆఫీసర్ గా పనిచేస్తూ ఉంటాడు. మాస్కోలోని షిప్ యార్డులో ఉన్న న్యూక్లియర్ డివైజ్ ను .. మిస్టర్ ఎక్స్ ను తీసుకురావలసిన బాధ్యతను 'రా' ఏజెంట్ గౌతమ్ (ఆర్య)కి అప్పగించబడుతుంది. అతను తన టీమ్ తో అక్కడికి బయల్దేరతాడు. అతని కదలికలపై కన్నేసిన అమరన్ చక్రవర్తి (గౌతమ్ కార్తీక్), ఆ డివైజ్ ను చేజిక్కించుకోవడానికి ప్లాన్ చేస్తాడు. గౌతమ్ నేపథ్యం ఏమిటి? అతని జీవితంలో 'కీర్తన' ( అనఘ)కి గల స్థానం ఎలాంటిది? పరమేశ్వర సూర్యప్రతాప్ తో గౌతమ్ కి గల సంబంధం ఏమిటి? అడుగడుగునా గౌతమ్ కి అమరన్ చక్రవర్తి అడ్డుపడటానికి గల కారణం ఏమిటి? అణు సంబంధమైన ఒక పెద్ద ప్రమాదం నుంచి ఈ దేశాన్ని కాపాడటం కోసం గౌతమ్ చేసే ప్రయత్నాలలో ఆయనకి ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి? అనేది మిగతా కథ. దేశ రక్షణకి సంబంధించిన ఒక ఆపరేషన్ చుట్టూ తిరిగే కథ ఇది. లవ్ .. ఎమోషన్ .. యాక్షన్ అనే మూడు ప్రధానమైన అంశాలను కలుపుకుంటూ దర్శకుడు ఈ కథను తయారు చేసుకున్నాడు. ఢిల్లీలోని 'రా' ప్రధాన కార్యాలయం .. చెన్నై .. రష్యా నేపథ్యంలో ఈ కథ పరిగెడుతుంది. హీరో .. విలన్ .. 'రా' టీమ్ ఈ కథలోని ప్రధానమైన పాత్రలుగా కనిపిస్తాయి. ప్రతి పాత్రను రిజిస్టర్ చేయడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. హీరో చెల్లెలి సెంటిమెంట్ కి కట్టుబడి ఉంటాడు. అలాగే తన తండ్రిని విపరీతంగా ద్వేషిస్తూ ఉంటాడు. అందుకు సంబంధించిన ఫ్లాష్ బ్యాక్ ను వెంటనే చెప్పకుండా ఆడియన్స్ లో ఆసక్తిని రేకెత్తించాడు. ఇక ఒక సాధారణ కుటుంబానికి చెందిన కుర్రాడు, విలన్ గా మారడానికి సంబంధించిన ఫ్లాష్ బ్యాక్ కూడా కాస్త బలంగానే కనిపిస్తుంది. ఆ వైపు నుంచి కూడా ప్రేక్షకులు సంతృప్తి చెందుతారు. ఏ తండ్రినైతే హీరో ద్వేషిస్తూ వచ్చాడో .. అదే తండ్రి కోరికను నెరవేర్చడం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టడమే ఈ కథలో మరింత బలమైన అంశంగా అనిపిస్తుంది. ఇక ఏ కథనైనా నెక్స్ట్ లెవెల్ కి చేర్చేవి ట్విస్టులే. అలాంటి ట్విస్టులు ఈ కథలోను అక్కడక్కడా కనిపిస్తాయి. కాకపోతే అవి ఆడియన్స్ కి అంత షాకింగ్ గా ఏమీ అనిపించవు. కాస్త సినిమా నాలెడ్జ్ ఉన్నవాళ్లు ఈజీగా గెస్ చేయవచ్చు కూడా. స్పై యాక్షన్ సినిమాలలో ప్రధానమైనవిగా కనిపించేవి యాక్షన్ ఎపిసోడ్స్. కాల్పులు .. ఛేజింగులు .. ఫైటింగులు ఒక రేంజ్ లో ఉండాలి. అప్పుడే జోనర్ కి తగిన అవుట్ పుట్ వచ్చిందని ఆడియన్స్ భావిస్తారు. అలా చూసుకుంటే ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ లు గట్టిగానే డిజైన్ చేశారు. అందుకు సంబంధించిన ఎపిసోడ్స్ పెర్ఫెక్ట్ గానే వచ్చాయని చెప్పాలి. కాకపోతే లవ్ .. ఫ్యామిలీ ఎమోషన్స్ పెద్దగా ప్రభావితం చేయలేకపోయాయి. స్పై యాక్షన్ సినిమాలు అనగానే, కథ అనేక దేశాలను చుట్టి రావలసి ఉంటుంది. అందుకు అయ్యే బడ్జెట్ కూడా భారీగానే ఉంటుంది. ఆ విధమైన భారీతనం ఈ సినిమాలో మనకి కనిపిస్తుంది. క్వాలిటీ విషయంలో రాజీ పడలేదనే చెప్పాలి. ఆర్టిస్టులంతా చాలా నేచురల్ గా చేశారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com